


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, ఆగస్టు 31, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 4 | వెల 4/-




# ఉత్తరాది జై కిసాన్

**జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశం, బీజేపీని ఎదుర్కోవడమే లక్ష్యంగా కార్యాచరణ**

**తెలంగాణ వ్యవసాయ విధానం దేశానికి పరిచయం**

**రైతు సంఘాలు, భావసారూప్య పార్టీలకు భాగస్వామ్యం**

**బీజేపీ వ్యతిరేక పార్టీలు, నేతలతో కొనసాగనున్న సంప్రదింపులు**

**ఢిల్లీ లేదా హైదరాబాద్‌లో జాతీయ స్థాయి సదస్సుకు యోచన**

**జాతీయ రాజకీయాల్లో ప్రవేశానికి కొంతకాలంగా పునాది వేసుకుంటూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఎదుర్కోవడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తదుపరి కార్యాచరణపై దృష్టి సారించారు. ఇందులో భాగంగానే పలు రాష్ట్రాల రైతు సంఘాల ప్రతినిధులతో రెండురోజుల పాటు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. వారితో విస్తృతంగా చర్చలు జరపడంతో పాటు తెలంగాణ వ్యవసాయ విధానాన్ని వివరించిన కేసీఆర్.. ఉత్తరాది రాష్ట్రాల్లో రైతు సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని భావిస్తున్నారు. ఆయా రాష్ట్రాల్లోని రైతు సంఘాలు, భావసారూప్య రాజకీయ పార్టీలకు సదస్సుల్లో భాగస్వామ్యం కల్పించాలనే యోచనలో ఉన్నారు.**

హైదరాబాద్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించిన కేసీఆర్.. ఈ మేరకు గత మే నెలలో చండీగఢ్‌లో బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేశారు. ఇదే తరహాలో త్వరలో ఉత్తరాది రాష్ట్రాల్లో జరిగే రైతు సదస్సుల్లోనూ పరిహారం చెక్కులను అందజేయనున్నారు. అదే సమయంలో తెలంగాణ వ్యవసాయ విధానాన్ని వివరిస్తారు. రైతు సదస్సుల నిర్వహణ, షెడ్యూల్ ఖరారు, రైతు సంఘాలతో సమన్వయ బాధ్యతలను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, రైతుబంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి అప్పగించారు. వచ్చే ఏడాది జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, గతంలో ప్రకటించిన తరహాలో కాకుండా జాతీయ పార్టీ ఏర్పాటుపై కొంత ఆచితూచి వ్యవహరించాలనే ధోరణిలో టీఆర్ఎస్ అధినేత ఉన్నట్లు ఆయన సన్నిహితవర్గాలు వెల్లడించాయి. మరోవైపు జాతీయ స్థాయిలో బీజేపీ వ్యతిరేక పార్టీలు, నేతలతో సంప్రదింపుల ప్రక్రియ కొనసాగించాలని నిర్ణయించారు. అందులో భాగంగానే కేసీఆర్ బుధవారం బిహార్ పర్యటనకు బయలుదేరి వెళ్తున్నారు. వాస్తవానికి మే 29, 30 తేదీల్లోనే బిహార్, పశ్చిమ బెంగాల్ పర్యటన షెడ్యూల్‌ను ప్రకటించిన సీఎం.. చివరి నిమిషంలో రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా బీజేపీ విధానాలను వ్యతిరేకించే పార్టీల ముఖ్యమంత్రులు, నేతలతో త్వరలో జాతీయ స్థాయిలో సదస్సు నిర్వహించాలనే యోచనలో కేసీఆర్ ఉన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం బిహార్ సీఎం నితీష్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌తో జరిగే భేటీలో జాతీయ రాజకీయాలు, కేంద్ర ప్రభుత్వ తీరుతో పాటు ఈ సదస్సు నిర్వహణపై చర్చించే అవకాశముందని టీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. దేశ రాజధాని ఢిల్లీ లేదా హైదరాబాద్‌లో సదస్సు ఉండే అవకాశమున్నట్లు తెలిసింది. ఇక రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీ దూకుడు పెంచుతున్న నేపథ్యంలో.. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ, టీఆర్ఎస్ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడంపై కేసీఆర్ దృష్టి సారించారు. అందులో భాగంగానే ఈ నెల 3న రాష్ట్ర కేబినెట్ భేటీ, సాయంత్రం పార్టీ శాసనసభ, పార్లమెంటరీ పార్టీల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలు జిల్లాల్లో నూతన కలెక్టరేట్ భవన సముదాయాలు, టీఆర్ఎస్ జిల్లా కార్యాలయాలను ప్రారంభించిన కేసీఆర్.. సెప్టెంబర్ 5న నిజామాబాద్, 10న జగిత్యాల కలెక్టరేట్‌లు ప్రారంభించనున్నారు. ఆ తర్వాత కూడా ఈ కార్యక్రమాలు కొనసాగించనున్నారు. మరోవైపు 12వ తేదీన ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల ఎజెండాపై సీఎం కసరత్తు చేస్తున్నారు. ధరణి, పోడు భూముల సమస్య, ఉపాధ్యాయుల పదోన్నతులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వంటి అంశాలు ఈ నెల 3న జరిగే కేబినెట్ భేటీ ప్రధాన ఎజెండాగా ఉండే అవకాశముందని సమాచారం.




# ఇన్‌ఫార్మర్ నెపంతో ఉపసర్పంచ్ హత్య



చర్ల: పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో భద్రాద్రి కొత్త గూడెం జిల్లా చర్ల మండలం కుర్నపల్లి గ్రామ ఉపసర్పంచ్, సీపీఎం నాయకుడు ఇర్పా రాము అలియాస్ రాముడు(36)ను మావోయిస్టులు సోమవారం అర్ధరాత్రి హతమార్చారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. రాము, అతడి భార్య ఇంటి వరండాలో నిద్రిస్తుండగా, అర్ధరాత్రి 12 గంటలకు సాధారణ దుస్తుల్లో వచ్చిన నలుగురు వ్యక్తులు రామును నిద్ర లేపారు. మాట్లాడే పనుందంటూ తీసుకెళ్తుండగా, రాము భార్య కనకమ్మ ఇంట్లో నిద్రిస్తున్న అత్త, మామలు, మరిదిని లేపింది. వాళ్లు లేచేలోపే రామును తీసుకెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి రహదారి వెంట రాత్రి 2గంటల వరకు వెదికారు. మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు మరోసారి వెదుకుతుండగా ఛత్తీస్‌గఢ్‌లోని నిమ్మలగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై రక్తపు మడు గులో రాము మృతదేహం కనిపించింది.

# తెలంగాణ మంత్రి కేటీఆర్‌కు కరోనా పాజిటివ్



హైదరాబాద్: టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మరోసారి కరోనా బారినపడ్డారు. ప్రస్తుతం ఆయన హోం ఐసోలేషన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ట్విటర్‌లో పోస్ట్ చేశారు కేటీఆర్. లక్షణాలు కనిపించడంతో టెస్టులు చేయించుకోగా పాజిటివ్ నిర్ధారణ అయ్యిందని తెలిపారాయన. స్వల్ప లక్షణాలతోనే ఆయన కరోనా బారిన పడ్డారు. గత కొన్ని రోజులుగా తనను కలిసిన వారందరూ దయచేసి పరీక్షలు చేయించుకోవాలని, జాగ్రత్తలు పాటించాలని ఆయన అభ్యర్థించారు.







# రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కార బాధ్యత కేంద్ర హోం శాఖదే

**కేంద్ర విద్యుత్ శాఖ పరిధిలో వచ్చే విషయం కాదు ఇదీ**

**ఏపీ విభజన చట్టం నిబంధనలు చెబుతున్నది ఇదే**

**ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య విద్యుత్ బకాయిల అంశంపై హోం శాఖ చొరవ చూపాలి**

**ఏపీ విద్యుత్ సంస్థలే తెలంగాణకు బాకీ ఉన్నాయి**

**రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్**



హైదరాబాద్, వార్త మిర్రర్ : విద్యుత్ బకాయిల విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాల విషయంలో కేంద్ర హోంశాఖ మాత్రమే జోక్యం చేసుకొని పరిష్కార మార్గాన్ని కనుగొనాలి తప్ప కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కాదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం రాష్ట్రాల మధ్య వివాదాలు ఏమైనా ఉంటే కేంద్ర హోంశాఖ చొరవ తీసుకొని వాటి పరిష్కారానికి మార్గాలు చూపాల్సిన బాధ్యత ఉంటుందని వినోద్ కుమార్ గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య విద్యుత్ బకాయల అంశంలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం ఏ మాత్రం సహేతుకం కాదని వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య విద్యుత్ బకాయిల విషయంలో రెండు వైపులా వాదనలు విన్న తర్వాతే కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకోవాల్సింది పోయి కేవలం ఆంధ్రప్రదేశ్ వాదనలను మాత్రమే సమర్థించి నెలరోజుల్లోగా విద్యుత్ బకాయిలు చెల్లించాలని తెలంగాణ రాష్ట్రానికి ఆదేశాలు జారీ చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని, ఇది ముమ్మాటికీ తప్పితమే అవుతుందని వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ రాష్ట్రాల మధ్య సమన్వయం కోసం పెద్దన్న పాత్ర పోషించాల్సి ఉంటుందని, కానీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య నెలకొన్న విద్యుత్ బకాయిల విషయంలో మాత్రం మౌనంగా ఉండడం తగదని వినోద్ కుమార్ అన్నారు.ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య క్లేమ్స్ అండ్ కౌంటర్ క్లేమ్స్ పట్టించుకోకపోవడం చూస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఆలోచన విధానం తెలంగాణకు తీరని అన్యాయం చేసే కోణంలోనే ఉందని స్పష్టమవుతుందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. విద్యుత్ బకాయిల అంశంలో విభజన చట్టం మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మాత్రమే జోక్యం చేసుకొని సామరస్యంగా సమస్యను పరిష్కరించే విధంగా చొరవ చూపాల్సి ఉంటుందని వినోద్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణ విద్యుత్ సంస్థలకు రూ. 12,940 కోట్లు బకాయి పడి ఉందని అధికారులు లెక్కలు చెబుతుండగా, వాటిని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ పట్టించుకోకపోవడం , కేవలం ఆంధ్రప్రదేశ్ కు వాదనలను మాత్రమే వినడం సరైన పద్ధతి కాదని వినోద్ కుమార్ పేర్కొన్నారు. విద్యుత్ బకాయిల విషయంలో ఏపీ జెన్ కో సంస్థ తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఉపసంహరించుకుందని వినోద్ కుమార్ గుర్తు చేశారు. ఏపీ జెన్ కో విధానాన్ని నిరసిస్తూ టీ.ఎస్. జెన్ కో అండ్ టీ.ఎస్. డిస్కం సంస్థలు రాష్ట్ర హై కోర్టులో రిట్ పిటిషన్లు వేశాయని కూడా వినోద్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తొలి రోజుల్లో అప్పటి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర విభజన చట్టాన్ని ఉల్లంఘించి తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేయకుండా అడ్డుకున్నారని, అప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ ను కొనుగోలు చేయాల్సి వచ్చిందని వినోద్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఉర్దూ పాత్రికేయులు



జగిత్యాల జిల్లా ఆగస్ట్ 30 వార్త మిర్రర్ : జగిత్యాల పట్టణంలోని తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల అధ్యక్షుడు ముజాహిద్ ఆదిల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన పాత్రికేయుల యూనియన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ప్రధాన కార్యదర్శి హఫేస్ ఆబిద్, సలహాదారులు ,ఇర్ఫాన్ జాఫర్ రషీద్, కన్వీనర్ ఫజల్ బైగ్ ,చీఫ్ అడ్వైజర్ ఖాన్ జియా ,జాయింట్ సెక్రెటరీ జామీర్ అలీ అద్నాన్, ఆర్గనైజర్ సెక్రెటరీ జుబేర్ అలీ, ఈసీ మెంబర్ యూనుస్ సయీద్ పాల్గొన్నారు



## ఘనంగా వినాయక చతుర్థి వేడుకలు

హుజూర్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో వినాయక చతుర్థి ముందస్తు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గణనాథుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుని మండపాన్ని రకరకాల పూల , పండ్లతో అలంకరించారు. అనంతరం గణనాథుడికి పలు రకాల వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. చిన్నారులు పార్వతి పరమేశ్వరుని వేషధారణలో వచ్చి అందర్నీ అలరించారు. కార్యక్రమాల్లో ఇన్చార్జులు సౌజన్య, సంధ్య ,ప్రేమ్ సాగర్, వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు నాగ మల్లేశ్వరి, లక్ష్మి ,సరిత, మమత, శ్రీకళ, ఉమామహేశ్వరి , శ్వేత తదితరులు పాల్గొన్నారు

## ప్లాంట్ గణేష్ ల పంపిణీ సంస్కృతి సేవ సమితి వెల్ఫేర్ సొసైటీ కోరుట్ల

కోరుట్ల ఆగస్ట్ 30 వార్త మిర్రర్ సంస్కృతి సేవ సమితి వెల్ఫేర్ సొసైటీ కోరుట్ల వారి ఆధ్వర్యంలో పట్టణంలోని నగరేశ్వరా స్వామి దేవాలయంలో 300 వందల ప్లాంట్ గణేష్ విగ్రహాలను పంపిణీ చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ నాయకుడు జిల్లా మణిరాజ్ మాట్లాడుతూ పర్యావరణ హితాన్ని కోరుతూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు భాగంగా ప్లాంట్ గణేష్ విగ్రహాలను పంపిణీ చెయ్యడం జరిగింది అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సేనాపతి కృష్ణచంద్ర,చాడా శివ,కోకొండ మణిరాజ్, హర్షిత్, రాహుల్, సాయి,వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు






## దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలి: ఆర్డీఓ సూరజ్ కుమార్

చౌటుప్పల్ వార్త మిర్రర్: దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని చౌటుప్పల్ ఆర్డీఓ సూరజ్ కుమార్ అన్నారు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లక్కారంలోని జయశ్రీ గార్డెన్లో ఐ ఎం ఆగ్రో విట్ చైర్మన్ ఐలయ్య యాదవ్ మంగళమ్మ దంపతుల సౌజన్యంతో ఆర్డీవో సురేష్ కుమార్ ల సహకారంతో 45 మంది దివ్యాంగులకు మంగళవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆర్డీవో సూరజ్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులకు సహకారం అందించడం మంచి పరిణామం అన్నారు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఐ ఎన్ ఆగ్రో విట్ చైర్మన్ ఐలయ్య యాదవ్ మంగమ్మ దంపతులను అభినందించారు ఐ ఎన్ ఆగ్రోవిడ్ చైర్మన్ ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ భవిష్యత్తులో మా సంస్థ నుంచి ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వస్తామన్నారు సరుకుల పంపిణీ పట్ల దివ్యాంగులు ఐలయ్య యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు భక్తుల బాలకృష్ణ సిలువేరు శ్రీనివాసు రచ్చ కొండ శీను తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరిపై గణనాధుని ఆశీస్సులు ఉండాలి

**విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



రంగారెడ్డి, వార్త మిర్రర్ : రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెల్పిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, గణనాధుని ఆశీసులు అందరిపై ఉండాలన్నారు. అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు.9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు.మట్టితో తయారు చేసిన వినాయకుల ప్రతిమలను ప్రతిష్టించి పూజలు నిర్వహించాలని కోరారు.

## మంచి పనులకు విఘ్నాలు తొలగాలి!

**ప్రజలకు " కోలేటి " వినాయక చవితి శుభాకాంక్షలు**



హైదరాబాద్ , వార్త మిర్రర్:- వినాయకచవితి సందర్భంగా తెలుగు ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణసంస్థ చైర్మన్ కోలేటి దామోదర్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయిఅందరికీ విజయాలు సిద్ధించాలని ఆయన ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రికెసిఆర్ చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని, సంక్షేమ ఫలాలు ప్రజలందరి కి చేరి సుఖ శాంతులతో జీవించే విధంగాచూడమని విఘ్నేశ్వరుడినిప్రార్థిస్తున్నానని దామోదర్ తెలియజేశారు. రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి విఘ్నాలు రాకుండాచూడాలని దామోదర్ గణ నాథుడ్నివేడు కున్నారు. విఘ్నాలు తొలగించే దైవంగాహిందూసంప్రదాయంలో వినాయకుడికిఅత్యంత ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొన్నారు.



## విద్యా సంవత్సరం ప్రారంభమై3 నెలలు గడుస్తున్న ఇంకా విద్యార్థులకు యూనిఫామ్స్ ,పాఠ్యపుస్తకాలు అందించక పోవడం చాలా సిగ్గు చేటు

**బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు కే ప్రవీణ్**

భిక్కనూర్, వార్తా మిర్రర్ : కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలంలోని విద్యార్థులకు యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాలు అందించాలని (బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమాఖ్య) డిమాండ్. భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ బహుజన ప్రజాసమ్య విద్యార్థి సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు కె . ప్రవీణ్ మాట్లాడుతూ.... విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్న ఇంకా విద్యార్థులకు స్కూలు యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాలు అందించకపోవడం చాలా దారుణం అన్నారు. స్కూళ్లలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యార్థులకు సరిపడ బాత్రూమ్స్ ,తరగతి గదులు త్రాగునీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. కొన్నిచోట్ల శిథిలావస్థకు చేరిన గదులోనే విద్య పాఠాలు చెప్తూ.. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చి, వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలన్నారు. స్లవెంజర్స్ ఫీజులు, చాక్ పీసులు డస్టరు, టేబుల్స్, బెంచ్ లు కంప్యూటర్లు, రిజిస్టర్ బుక్కులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం (2022-2023) బడ్జెట్లో నిధులు కేటాయించినప్పటికీ నిధులు ఖర్చు చేయడంలో విఫలమైందన్నారు నిధులు పక్కదారి మల్లిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు .రాష్ట్ర ప్రభుత్వం గతంలో కేజీ టు పీజీ విద్యఉచిత నిర్బంధ విద్య స్కూళ్లలో సన్న బియ్యం ప్రభుత్వ పాఠశాలను పట్టిసం చేస్తూ అంటూ ఎన్నో హామీలు ఇచ్చి, ఇప్పుడు మాట తప్పిందన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా నిర్వీర్యం చేసి విద్యార్థుల పొట్ట కొడుతున్నారన్నారు. విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తామని చెప్పి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థను గాలికి వదిలేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తున్నారన్నారు . ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానం ( నీప్ ) చట్టాన్ని తీసుకొచ్చి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థను పటిష్టం చేసి సమస్యలన్నిటిని పరిష్కరించకపోతే (బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమాఖ్య )ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి డి ఎస్ ఎఫ్ నాయకులు శ్రావణ్ , రమేష్ ,అనిల్, సురేష్,రాజు,మహేష్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోరికలు తీర్చే దేవతగా ప్రసిద్ధిగాంచిన కొచ్చర్ మైసమ్మ తల్లి



నసురుల్లాబాద్, వార్త మిర్రర్ : కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో పుచ్చర్ మైసమ్మ తల్లి భక్తులకు కోరిన కోరికలు తీర్చే దేవతగా ప్రసిద్ధిగాంచింది ఆదివారం ఆయా ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు మైసమ్మ తల్లికి మహిళలు నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు అనంతరం ఆలయ పరిసర ప్రాంతాల్లో వనభోజనాలు ఏర్పాటు చేసుకుంటారు కోరుకున్న వారికి కొంగు బంగారం గా కొచ్చర్ మైసమ్మ తల్లి కోరికలు తీరుస్తున్నదని వారి నమ్మకం దూర ప్రాంతాల నుండి జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి వారి మొక్కులనుతీర్చుకుంటారు.

## మట్టి గణపతులనే పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**టిపిసిసి కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి**

ఎల్బీనగర్, వార్త మిర్రర్ : నీళ్లలో సులభంగా కరిగిపోయే మట్టి గణపతులను, మండపాలలో, ఇళ్లల్లో ఏర్పాటు చేసుకుని ఈ వినాయక చవితికి అందరూ ఆ దేవదేవున్ని పూజించడం ద్వారా, పర్యావరణానికి మేలు చేయాలని టిపిసిసి కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి కోరారు. ఇప్పటికే పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల ఏర్పాటు వల్ల నిమజ్జనం సమయములో ఆ విగ్రహాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడుతోందన్న ఆయన, తద్వారా పర్యావరణానికి హాని జరుగుతుందని అన్నారు. జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దిల్ సుక్ నగర్, ఎల్బీనగర్, హయత్ నగర్ కేంద్రాలలో మట్టి గణపతి ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... మట్టి గణపతుల ఏర్పాటు పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ఇప్పటికే ప్రజల్లో పర్యావరణహితమైన మట్టి గణపతులను పూజించే చైతన్యం పెరిగిందని, రానున్న రోజులలో వందకు వందశాతం మట్టి గణపతి ప్రతిమలనే ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వ శాఖలు చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే రానున్న రోజులలో పర్యావరణం మరింత దెబ్బ తినే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి

సదాశివ నగర్, వార్తా మిర్రర్ : కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యన భోజనం పరిశీలించారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చూస్తుందని ఆయన తెలిపారు రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ చేస్తున్నాడని అయినా హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి, జడ్పిటిసి నర్సింలు, ఎంపిటిసి బీరయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు అల్తాఫ్, గ్రామస్తులు మధ్యాహ్న భోజనం చేశారు

## సిపిఐ రాష్ట్ర 3వ మహాసభ లను జయప్రదం చేయండి

**సిపిఐ మండల కార్యదర్శి, కొమ్ముల భాస్కర్**

రంగారెడ్డి, వార్త మిర్రర్ : సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు సెప్టెంబర్ 4 నుండి 7 వరకు హైదరాబాదులోని శంషాబాద్ నగరంలో జరుగుతున్నాయని మంగళవారం రోజున అక్కనపేట మండలం లోని గౌరవెల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ వేముల నర్సింహులు అమర స్థూపం వద్ద గోడ పత్రిక ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు పర్శరాములు, గుడాటిపల్లి గ్రామ మాజీ కార్యదర్శి బైరి శ్రీనివాస్, సీపీఐ నాయకులు బండి భాస్కర్, కొమ్ముల సంపత్, చెరుకు సంపత్, అత్తెన సంబరాజు, సీపీఐ మహిళా నాయకురాళ్లు కొమ్ముల లక్ష్మీ మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వగలరు

## జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. పోతుగంటి శంకర్‌గౌడ్



కోరుట్ల ఆగస్ట్ 30 వార్త మిర్రర్ : భారతీయులు భక్తి శ్రద్ధలతో హిందూ భక్తులు వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించి మండ పాలను విద్యుత్ కాంతులతో వినాయకునికి నవరాత్రులు పూజలు చేసి వారి కృపకు పాత్రులు కావాలని చేసే పండుగకు.ఎలాంటి షరతులు లేకుండా నాణ్యమైన విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని టీపీసీసీ నాయకులు సుజిత్ రావు సూచన మేరకు ఈ రోజు కోరుట్ల పట్టణంలో విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ అధికారుల కు కాంగ్రెస్ పార్టీ పక్షాన జిల్లాకిసాన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో యండి రహీం. మధు,రాజి. రాజు.అక్బర్.రహమాన్.రవి. తదితరులు పాల్గొన్నారు








## రైతు భీమా చెక్కును పంపిణీ చేసిన ఎంపీపీ

వార్త మిర్రర్ పిట్లం : కామారెడ్డి జిల్లా పిట్లం మండలం హస్నాపూర్ గ్రామంలో మంగళవారం నాడు రైతు బీమా చెక్కులు ఎంపీపీ కవిత విజయ్ పంపిణీ చేశారు. హస్నాపూర్ గ్రామానికి చెందిన కొండ నాగయ్య గత 20 రోజుల క్రితం మృతి చెందడంతో, అతని భార్య కొండ సావిత్రికి ఐదు లక్షల రూపాయల రైతు బీమా పథకం కింద చెక్కులు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, హస్నాపూర్ సర్పంచ్ గోపాల్ రెడ్డి, పిట్లం సర్పంచ్ విజయ శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు శపథం రెడ్డి, సాయి రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మంచి శశిధర్, టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి రెహమతుల్లా, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నరస గౌడ్, ఏ ఈ ఓ వీణ తదితరులు పాల్గొన్నారు.




## వై ఆర్ పి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రాహాల పంపిణీ

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో వై ఆర్ పి ట్రస్ట్ సహకారంతో ఉచిత మట్టి విగ్రాహాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు.పట్టణ అధ్యక్షులు వాసా విద్యాసాగర్.జిల్లాఉపాధ్యక్షులు భూసా శ్రీనివాస్ జిల్లా కార్యదర్శులు రంగా వెంకటేశ్వర్లు.కనకదుర్గమ్మ చైర్మన్ శీలసత్యనారాయణ.పట్టణ. బెలిదే సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి జయారపు శివప్రసాద్.జిల్లా యూత్ ఉపాధ్యక్షులు వెలుపల్లి సందీప్.పట్టణ మహిళా అధ్యక్షులు బెలిదేనర్మద.ప్రధాన కార్యదర్శి వనమా మౌనిక.మండల యువజన అధ్యక్షులు కలకుంట్ల రవికుమార్..పట్టన అధ్యక్షులు వనమా ప్రవీణ్..పోల నవీన్.నాయకులు పాల్గొన్నారు..



## పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ పట్టణంలలోని స్థానిక మునిసిపల్ కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ లో బభాగంగా అందరూ మట్టి వినాయకుని విగ్రహాలతో పూజలు జరుపుకోవాలని మునిసిపల్ చైర్మన్ తిరునగరి భార్గవ్ తెలియజేసారు .3000 వినాయక విగ్రహాలను ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కకమిషనర్ రవీంద్ర సాగర్ కౌన్సిలర్ రమేష్ ,ఉదయ భాస్కర్, సలీమ్, సత్యవేణి, శ్రీనివాస్ ,కోలా వెంకన్న, సాయి లక్ష్మి, AE అజాంబాబా పాల్గొన్నారు.



## జంక్షన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

మెట్ పల్లి ఆగస్ట్ 30 వార్త మిర్రర్ : మెట్ పల్లి పట్టణంలో జిల్లా కలెక్టర్ రవి తో కలిసి పర్యటించిన జగిత్యాల జిల్లా టీఆర్ఎస్ అధినేత, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద శాస్త్రి జంక్షన్ నిర్మాణ పనులకు మరియు బస్ డిపో వద్ద రాజీవ్ గాంధీ జంక్షన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.దసరాలోపు ఈ రెండు జంక్షన్ లు అందుబాటులోకి వస్తాయని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే పూర్తి బాధ్యత నాదని అన్నారు.అనంతరం నిర్మాణంలో ఉన్న వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్లను కలెక్టర్ తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే పనులు జరుగుతున్న తీరుతో సంతృపి వ్యక్తం చేసారు.మరియు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మరియు వైస్ చైర్మన్. కౌన్సిలర్లు ,టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్ నగర్ ఆగస్టు 30 వార్తా మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో తహశీల్దార్ వజ్రాల జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని మొదట హుజూర్ నగర్ మండల ప్రజా పరిషత్ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన శ్రీనివాసపురం ఒకటి(మెదర కోటేశ్వరరావు) బూరుగడ్డఒకటి(బొడ్డు సంధ్య) లింగగిరి రెండు(వానరాసి నాగయ్య,దుడుకూరి ఉపేంద్ర) ఎంపీడీవో కార్యాలయ సుపర్ డెంట్ కే వి నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు కుట్టు మిషన్ల ను పంపిణీ చేశారు.అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ బీసీ లకు 85,ఈ బిసి 15 ముస్లిం 8 ఎస్ టి 3, 1,11,12,876 (ఒక కోటి పదకుండు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు రూపాయలు) విలువ గల 111చెక్కులను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 50వేల రూపాయల విలువ కుట్టు మిషన్లను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. 111 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీకి ఇంటింటికి గడపగడపకు వచ్చి ఇవ్వాలనుకున్నామన్నారు. లబ్ధి పొందిన లబ్ధిదారు తెలంగాణలో జరుగుతున్న రాజకీయాలపై కెసిఆర్ పథకాలపై చర్చించుకోవాలన్నారు కెనడాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెళ్లి చేసుకుంటే లక్ష రూపాయలు డబ్బులు ఇస్తుందంటే నివ్వెర పోయారని ఆశ్చర్య వ్యక్తం చేసి పెళ్లి ఎవరిష్టం వారిది పెళ్లి చేసుకుంటే కూడా డబ్బులు ఇస్తారా అంటూ అడిగారన్నారు అభివృద్ధి ప్రతి గ్రామంలో వీధులలో జరుగుతుందని ఈ పనులు ఎప్పుడో జరగవలసి ఉన్నవని ప్రతిపక్ష పార్టీలు కోర్టులను ఆశ్రయించి పనులను అడ్డుకోవడం వలన ఇప్పుడు ప్రారంభించి పనులు చేయడం జరుగుతుందని వాటి త్వరలో పూర్తి చేస్తామని మున్సిపాలిటీ పరిధిలో ఒకపక్క రోడ్లు మరొక పక్క గుంటలకు పూర్తి బాధ్యులు ప్రతిపక్ష నాయకులేనని వారు పైపులైను విషయంలో కోర్టుకు వెళ్లడం వలన ప్రజలు బాధలు పడవలసి వస్తుందని ప్రజలు ఆలోచించి అభివృద్ధిని చూసి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను లబ్ధి పొందిన లబ్ధిదారులు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ప్రతిపక్షాలకు జవాబు చెప్పాలన్నారు ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు ఎంపిపి గూడెపు శ్రీనివాస్ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, అమరవరం సర్పంచ్ సుజాత అంజిరెడ్డి, వేపల సింగారం సర్పంచ్ శిరీష, లింగగిరి కర్నాటి అంజిరెడ్డి, సీతారామపురం అద్దంకి సైదేశ్వర రావు బూరుగడ్డ సర్పంచ్ షేక్ సలిమా, కరక్కాయలగూడెం కిత జయమ్మ,మర్రి గూడెం సర్పంచ్ గల్లా సైదులు,గోపాల పురం శాసనాల నాగ సైదయ్య ,లక్కారం సర్పంచ్ గుండెపంగు సౌజన్య, శ్రీనివాసపురం సర్పంచ్ రమ్య నాగరాజ్ అంజలీ పురం రామ నర్సమ్మ ఎంపీటీసీలు మచ్చ వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నెం గోపిరెడ్డి , పట్టణ అధ్యక్షుడు అమర్నాథరెడ్డి చావా సహదేవరావు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు

## వ్యక్తిగత దూషణలు విమర్శలు చేస్తే చెప్పులతో కొట్టి తరుముతాం

జగిత్యాల జిల్లా ఆగస్ట్ 30 వార్త మిర్రర్ : జగిత్యాల జిల్లా కొడిమ్యాలలో టిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులను వ్యక్తిగత దూషణలు చేసి విమర్శిస్తే బిజెపి నాయకులను చెప్పులతో ఉరికిచ్చి కొడతామని హెచ్చరించారు .బిజెపి నాయకులు మతం పేరు మీద ,కులం పేరు మీద, రాజకీయ విద్వేషాలు రెచ్చగొడుతూ, పబ్బము, గడుపుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి జీర్ణించుకోలేకనే వ్యక్తిగత, దూషణలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ లు మెన్నెని రాజనర్సింగ రావు, పోలు రాజేందర్ ఎంపీటీసీ లు, సర్పంచ్ లు,టిఆర్ఎస్ మండల్ అధ్యక్షులు పులి వెంకటేష్, తెరాస నాయకులు మల్లేశం, అజయ్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





### మట్టి వినాయకున్ని పూజిద్దాం..

## పర్యావరణాన్ని కాపాడుదాం

### పవర్ యూత్ వ్యవస్థాపకులు కొండ శ్రీకాంత్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : ప్లాస్టిక్ నివారిద్ధం ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని పవర్ యూత్ వ్యవస్థాపకులు కొండ శ్రీకాంత్ గౌడ్ అన్నారు.మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా పవర్ యూత్ ఆధ్వర్యంలో కొండ శ్రీకాంత్ గౌడ్ మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పవర్ యూత్ అధ్యక్షులు ఉప్పల నాగరాజు, రాచకొండ గిరి, విరమళ్ళ ఆంజనేయులు గౌడ్, పల్లె ఆనంద్, గంట రాజు సాగర్, సికీలమెట్ల శివప్రసాద్ ,గంగాపురం సాయి కొప్పు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎంతగానో అభివృద్ధి చెందుతుంది: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జడ్చర్ల : రాజపూర్ మండల పరిధిలో కొత్తగా 687 పెన్షన్లు మంజూరు.మండల పరిధిలో 126 కళ్యాణాలక్ష్మి చెక్కులు, 8 మందికి రూ. 9.40 లక్షల CMRF చెక్కుల పంపిణీ. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తోడ్పాటుతో నియోజకవర్గ ఎంతగానో అభివృద్ధి చెందుతుంది రాజాపూర్ గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాజాపూర్ మండల పరిధిలో ఎంతోమందికి ఆసరా పింఛన్లు ఇచ్చి వారి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ను మన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మనము ఎన్నడూ మరవకూడదని వారి బాటలోనే నడుస్తూ వారు వెన్నంటే ఉండాలని మనకు ఇటువంటి పథకాలు మరెన్నో అందిస్తారని సర్పంచ్ బచ్చిరెడ్డి అన్నారు అనంతరం వృద్ధుల్లో, ఒంటరి మహిళల్లో ఆత్మగౌరవాన్ని నింపేందుకు సీఎం కేసీఆర్ ఆసరా పథకాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రాజపూర్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలో కొత్తగా మంజూరైన 687 కొత్త అసర పెన్షన్ కార్డులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అందచేశారు. తదుపరి పలు గ్రామాలకు చెందిన 126 మందికి మంజూరైన రూ.1.30 కోట్ల విలువైన కళ్యాణాలక్ష్మి చెక్కులను అందచేశారు. అలాగే 8 మందికి సీఎం సహయనిది నుండి మంజూరైన రూ.9.40 లక్షల %జవీ=ఖీ% చెక్కులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంతకుముందు రాజపూర్ మండల కేంద్రంలో పర్యటనలో బాగంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రాజపూర్ నూతన గ్రామ పంచాయతీ భవనం, మెస్త్రి సంఘ భవనలకు శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మించిన కరెంటు సెక్షన్ ఆఫీస్, పీర్ల మస్జీద్ ను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ ఎంపిపి, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, రాజాపూర్ గ్రామ ఉపసర్పంచ్, వార్డ్ నెంబర్లు, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## 'కేవలం లక్ వల్లే ఇండియా గెలిచింది'! అసలేం మాట్లాడుతున్నావు?

ఇక హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో లక్ష్య ఛేదనలో భాగంగా టీమిండియా మరో రెండు బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. రసవత్తరంగా జరిగిన పోరులో చిరకాల ప్రత్యర్థిపై ఐదు వికెట్ల తేడాతో గెలుపొంది టీ20 ప్రపంచకప్-2021 టోర్నీలో ఎదురైన పరాభవానికి బదులు తీర్చుకుంది. ఈ నేపథ్యంలో టీమిండియా విజయాన్ని ప్రశంసిస్తూనే.. ఆఖరి వరకు పోరాడిన పాకిస్తాన్‌ను సైతం అభినందిస్తున్నారు నెటిజన్లు. ఈ క్రమంలో ఓ పాకిస్తాన్ జర్నలిస్టు మాత్రం భారత జట్టు విజయాన్ని అపహాస్యం చేసేలా ట్వీట్ చేసి ట్రోలింగ్ బారిన పడ్డాడు. సొంత జట్టు

చిరకాల ప్రత్యర్థుల మ్యాచ్ ముగిసిన తర్వాత అర్ఫా ఫిరోజ్ జేక్ అనే జర్నలిస్టు.. "ఈరోజు ఇండియా కంటే లక్ గొప్పగా క్రికెట్ ఆడింది. ఒకవేళ లక్ ఫేవర్ చేసి ఉండకపోతే ఇండియా.. పాకిస్తాన్ మీద గెలిచేదే కాదు. ఈరోజు ఇండియా కంటే పాకిస్తాన్ గొప్ప ప్రదర్శన కనబరిచింది" అని ట్వీట్ చేశాడు. ఈ నేపథ్యంలో సొంత దేశ అభిమానుల నుంచి కూడా అతడు విమర్శలు ఎదుర్కొంటున్నాడు.

తనను ముల్తాన్‌కు చెందిన వ్యక్తిగా పేర్కొన్న సోహైబ్ అనే ఓ ట్విటర్ యూజర్.. "ఈరోజు నుంచి బ్లాక్ చేస్తున్నా. నువ్వు స్పోర్ట్ జర్నలిజం వదిలేయడం బెటర్. ఏదో పిచ్చి స్ట్రిప్టులు రాసుకో" అంటూ ?కౌంటర్ ఇచ్చాడు. జమీల్ ఖాన్ అనే మరో నెటిజన్.. "నువ్వు మాట్లాడేది పూర్తిగా తప్పు. ఈరోజు ఇండియా అద్భుతంగా ఆడింది" అని పేర్కొ న్నాడు. టీ20లలో టీమిండియా పాకిస్తాన్ మీద సుమారుగా 8 మ్యాచ్‌లు గెలిచింది.. అయినా నువ్వు లక్ గురించి మాట్లాడుతు న్నావా అంటూ మరో ట్విటర్ యూజర్ సదరు జర్నలిస్టుకు చురకలు అంటించారు. ఇక మరికొంత మంది.. ఆటగాళ్ల క్రీడాస్ఫూ ర్తిని చాటుతుంటే నువ్వు మాత్రం ఇలాంటి వ్యాఖ్యలతో ఏం సాధిద్దామని అనుకుం టున్నావు. అసలేం మాట్లాడుతున్నావో అర్థం అవుతోందా అని ఏకిపారేస్తున్నారు.

# మునుగోడు ఉప ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలి

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపు



చిట్యాల వార్త మిర్రర్: మునుగోడు ఉప ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి తన నిజ స్వరూపాన్ని బయటపెడుతూ హక్కులను కాల రాస్తుందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. చిట్యాలలో మంగళవారం ముదిరెడ్డి సుధాకర్రెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఎం నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీల సంయుక్త సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో ఎన్నికైన బిజెపి వ్యతిరేక ప్రభుత్వాలను కూల్చే పనిలో నరేంద్ర మోడీ నిమగ్నమయ్యారని వారన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల యొక్క తీర్పులకి వ్యతిరేకంగా నరేంద్ర మోడీ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలని కూల్చడం మంచి పద్ధతి కాదన్నారు. కేంద్రంలోని మోదీ సర్కార్ అదానీ, అంబానీ వంటి కార్పొరేట్‌శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చేందుకు బిజెపి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పరిశ్రమలు, ప్రభుత్వ రంగసంస్థలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పోతే సంపదంతా వారి వద్దే కేంద్రీకృతమవుతుందన్నారు. దుర్మార్గమైన విధానాలను అనుసరిస్తున్న బిజెపికి వ్యతిరేకంగా జరిగే ఆందోళనలు, పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల కార్యదర్శి లు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మహ్మద్ జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్య, కొండ మడుగు నర్సింహ, డబ్బికార్ మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన యల్లం వీరయ్య,కొండూరు శ్రీనివాసులు తదితరులు మంగళవారం నాడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు సమక్షంలో సిపిఎం ప్రజా సంఘాలలో చేరారు. సిపిఎం ప్రజా పోరాటాలకు ఆకర్షితులై వారు చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్ర కండువా లు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,అవిశెట్టి శంకరయ్య,మండల నాయకులు నారబోయ్న శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ తెలంగాణలో అభివృద్ధి కోరుకుంటుంది

## కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి



వార్త మిర్రర్ ఆమనగల్ : కేంద్ర సాంస్కృతిక పర్యాటక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రివర్యులు గౌ శ్రీ కిషన్ రెడ్డి గారు ఆమనగల్లో పర్యటించారు తదుపరి అనంతరం బివిన్నార్ గార్డెన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల గురించి ఆయన తెలియజేశారు కల్వకుర్తి నుంచి కొల్లాపూర్ నేషనల్ హైవే రోడ్డు 79 కిలోమీటర్లు రోడ్డు 886 కోట్ల రూపాయలతో వేయించడం జరుగుతుంది అలాగే కల్వకుర్తి నుండి మల్లేపల్లి వరకు 40 కిలోమీటర్ల దూరం రోడ్డు 300 కోట్ల రూపాయల తో వేయించడం జరుగుతుంది 96% పని పూర్తి అయ్యింది అని తెలియజేశారు అదేవిధంగా మెదక్ పల్లి నుంచి హాలియా 40 కిలోమీటర్ల రోడ్డు 294 కోట్లతో 75% పని పూర్తిజడ్చర్ల నుంచి కల్వకుర్తి రోడ్డు అడిషనల్ 40 కోట్లు నేషనల్ హైవే సంబంధించి నందినేని విలేజ్ జుక్కం విలేజ్ 30 కిలోమీటర్ల నుంచి 972 కిలోమీటర్లు మంజూరు చేయడమైనది. 6 లైన్ హైవే జులకల్ నుంచి డిండి దేవరపల్లి 1280 కోట్లతో రోడ్లు వేయించడం జరుగుతుంది శ్రీశైలం హైవే నాలుగు లైన్ గా రోడ్డుగా కన్వీనెంట్గా 85 కిలోమీటర్లు దూరం తుక్కుగూడ డిండి మధ్య లో ఉంటుంది దీనికి ఖర్చు 1720 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది అదేవిధంగా కడ్తాల్ లోని మైసిగండి మైసమ్మ అమ్మవారి దేవాలయానికి రెండు కోట్ల రూపాయలు త్వరలో మంజూరు చేస్తామని తెలియజేశారు. బి జే పి పార్టీ చేతల పార్టీ కానీ మాటల పార్టీ కాదు 1200 మంది బలిదానం చేస్తే తెలంగాణ వచ్చింది ఎంతోమంది ధర్నాలు చేసి అమరులైతే తెలంగాణను సాధించుకున్నా%శీ% అలాంటి తెలంగాణను కల్వకుంట్ల కుటుంబం సీఎం చంద్రశేఖర్ గారు దుర్వినియోగం చేస్తున్నారని కిషన్ రెడ్డి గారు అన్నారు. ఈరోజు బిజెపి పార్టీ తెలంగాణలో అభివృద్ధి కోరుకుంటుందిబిజెపి పార్టీ తెలంగాణలో అభివృద్ధిలోకి వస్తే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఆయన అన్నారు ఇంకా చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న పథకాలు కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైనవే అని ఆయన సభ ముఖంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ. జాతీయ ఓ బి సి సభ్యులు తల్లోజి ఆచారి గారు కండె హరి ప్రసాద్ గారు ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ రాంపాల్ గారు వైస్ చైర్మన్ దుర్గయ్య కౌన్సిలర్లు బైకని శ్రీశైలం యాదవ్ చెన్నకేశవులు గోరటి నరసింహ విక్రం రెడ్డి కృష్ణ యాదవ్ శ్రీకాంత్ సింగ్ విజయ్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల బస్టాండ్ ప్రాంగణంలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు అనుమతించాలి

కోరుట్ల ఆగస్ట్ 30 వార్త మిర్రర్ : కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో హిందువుల ఆరాధ్య దైవం చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్,. కమిషనర్ అయాజ్ లు అనుమతించాలని బీజేపీ కౌన్సిలర్లు, కోరుట్ల పట్టణ 22వ వార్డు కౌన్సిలర్ మాడవని నరేష్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఐలాపూర్ రోడ్ లో అసంపూర్ణంగా నిలిచిపోయిన తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ భవనం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు ఎన్నో ఏళ్లుగా ఇట్టి కళ్యాణ భవనం పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించడం ద్వారా పట్టణ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని ఆరోపించారు ఇప్పటికైనా వీలైనంత త్వరగా కళ్యాణమంటపాన్ని పూర్తి చేయాలని తద్వారా పట్టణ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని స్పష్టం చేశారు. పట్టణంలోని పలు ఆలయాల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని అలాగే ఇతర ఆలయాల మరమ్మత్తుల నిమిత్తం కోసం కూడా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్లు శీలం జయలక్ష్మి వేణుగోపాల్, ములుమూరి అలేఖ్య, దాసరి సునీత శేఖర్, పెండెం గణేష్ తదితరులున్నారు.



# పట్టణ అభివృద్దే లక్ష్యం : మునిసిపల్ చైర్ పర్సన్ డా.బోగ.శ్రావణి ప్రవీణ్



జగిత్యాల జిల్లా ఆగస్ట్ 30 వార్త మిర్రర్ : జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక అధ్యక్షురాలు డా.బోగ.శ్రావణి ప్రవీణ్ అధ్యక్షతన ఆగస్టు-2022 మాసము కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగినది.ఇట్టి సమావేశములో చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణములో గతములో కంటే చాలా అభివృద్ధి పనులు చేసుకున్నామని, అందులో భాగముగా ప్రతి వార్డుకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అలాగే సీజనల్ కాలము వచ్చిన దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నామని మా పాలకవర్గం జగిత్యాల పట్టణం అభివృద్ధి మరియు సంక్షేమం దిశగా కృషి చేస్తున్నామని కావున ప్రజలందరూ సహకరించి పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరని కోరినారు.ఇట్టి సమావేశంలో 09 ఎజెండా అంశములను ఆమోదించారు.పలువురు కౌన్సిలర్స్ పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకరగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులని అదేశించనైనది ఇట్టి సమావేశంలో వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ స్వరూపరాణి,కౌన్సిల్ సభ్యులు, కొ-ఆప్షన్ సభ్యులు, డి.ఈ రాజేశ్వర్,ఏఈ శ్రీనివాస్,ఏ ఈ.శరన్ తేజ, అనిల్ ,జే.ఎ.ఒ గణేష్,టిపిఎస్ శ్యాం, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# పర్యావరణహిత కోసం కస్తూరి ఫౌండేషన్ కృషి అభినందనీయం

మిర్యాలగూడ వార్తమిర్రర్ : మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్ లో సోమవారం వినాయక మట్టి విగ్రహాలను కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిగడాల సురేష్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం కృషి చేస్తున్న కస్తూరి ఫౌండేషన్ మరో అడుగు ముందుకు వేసి పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ నిషేధించి మట్టి విగ్రహాలను పూజించాలని అందులో భాగంగా మట్టి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టి, కాలుష్య నివారణకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ వారి సభ్యులు గుడిపాటి కోటయ్య చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ద్వారా తయారుచేసిన విగ్రహాల వలన వాయు కాలుష్యం, జల కాలుష్యం పెరిగి పశువులు, పక్షులు, మనుషులు అనేక రోగాల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోగాల బారి నుంచి పశుపక్షాదులను మనుషులను రక్షించడం కోసం పర్యావరణహితాన్ని కలిగించే మట్టి గణపతులను పూజించి మనల్ని మనమే రక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెండె వెంకట్, వీరనారాయణ, స్వర్ణాల వెంకయ్య, గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, మద్దిరాల నిరంజన్ రెడ్డి, సోమలింగం, నరసింహ, కట్టెబోయిన శ్రీనివాస్, గంగుల బిక్షం, బచ్చునబోయిన మహేష్, అగర్ సింగ్, భాస్కర్, గోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి పార్టీ నిత్యవసర ధరలు అదుపదు లేకుండా పెంచడం జరిగిందని అన్నారు నేడు పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కేంద్ర ప్రభుత్వం యొక్క వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4న చలో ఢిల్లీ ధరల పై యుద్ధం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం రాష్ట్ర కన్వీన తూర్పుంటి రవి ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బోయ రామచంద్రం దళిత విభాగం మండల అధ్యక్షులు నందగిరి భీమయ్య,ఊదరి శ్యాంసుందర్, ఊదరినరసింహ,ఎర్ర శంకర్,ఊదరి శ్రీనివాస్, ఊదరి రాజు,మల్కాపురం నరసింహ,బోయ ఆనంద్, బాలరాజు,బోయ అరవింద్, తూర్పుంటి వంశీ,సాతిరి రమేష్,ఎడ్ల లింగస్వామి,ఎర్ర వినోద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,సుర్వి లగ్గొని వెంకటేష్,సామకుర రాజయ్య,బడేటి సత్యనారాయణ,బడుగు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు



# విశ్వబ్రాహ్మణుల సమస్యలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా : మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు పట్టణం లో బూడిద భిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే నివాసం లో యాదగిరిగుట్ట విశ్వబ్రాహ్మణులు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను తెలిపారు బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు



# ఉమా రాణికి లక్ష రూపాయల ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి మండల పరిధిలోని హనుమాపురం గ్రామానికి చెందిన బుచ్చల ఉమారాణి కి లక్ష రూపాయలు ఎల్ఓసి చెక్కును భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు వైస్ ఎంపీపీ నీలం సంజీవరెడ్డి తాజ్పూర్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్. చిలువేరు మధు నాగపురి కృష్ణ హనుమాపురం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు



రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వీరన్న పల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన లి 1)కడారి అంజయ్య లి ఇంటి స్లాబ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి వెంకటేష్ అన్నగారు తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ సీకులు కంకర ఇప్పించడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన కడారి అంజయ్య కుటుంబ సభ్యులు లిఉప్పల వెంకటేష్ అన్నగారి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి రాఘవేందర్ జైపాల్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి నూనె జంగయ్య తదితరులు పాల్గొన్నారు



# మున్సిపల్ కార్యాలయంలో ఏఈలకు ఘనంగా సన్మానం

కోరుట్ల ఆగస్ట్ 30 వార్త మిర్రర్ : కోరుట్ల పట్టణంలో విద్యుత్ శాఖలో ఏ ఈ లు గా విశేష సేవలు అందించి బదిలీపై వెళ్తున్న అమరేందర్ ని, మరియు రవి ని ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి సేవలు మరువలేనివని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనీల్,వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్లు ,అధికారులు తదితరులుపాల్గొన్నారు



# మానవత్వం చాటుకున్న సదాశివ నగర్ మోడల్ స్కూల్ విద్యార్థులు

సదాశివనగర్, వార్త మిర్రర్ : కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ ఆదర్శ పాఠశాలలో నైట్ వాచ్ మెన్ కు ఆర్థిక సహాయము మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న నైట్ వాచ్మెన్ వాగు మారి రాజయ్య అనే వ్యక్తికి ఇటీవల రోడ్డు ప్రమాదంలో వెన్నుముకకు గాయం కాగా ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా రెండు లక్షలకు పైగా వైద్య ఖర్చులు అవసరం కాగా పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలను అందజేసి మానవత్వాన్ని చాటారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భానుమతి అధ్యాపకులు రాజశేఖర్ లింగమయ్యలు పాల్గొన్నారు

## వినాయక విగ్రహాల పంపిణీ మహెూత్సవంలో పిల్లుట్ల రఘు

### స్నేహపూరిత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

### 300 విగ్రహాలు బహుకరించిన ఓజో ఫౌండేషన్ అధినేత పిల్లుట్ల రఘు



హుజూర్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో కులమతాలకు అతీతంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు చోటు లేకుండా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు తెలిపారు ఓజో అధినేత పిల్లుట్ల రఘు సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజక వర్గం వ్యాప్తంగా మంగళ వారం 300 వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు మీడియాతో మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల సందర్భంగా హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీ వారు గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకొని మండపాలను పటిష్టంగా నిర్మాణం చేసి భక్తిశ్రద్ధలతో ఆ గణనాథుని పూజించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకొని స్నేహపూర్వక వాతావరణంలో గణేష్ నిమజ్జనం చేసుకోవాలని సూచించారు.

# సకల విఘ్నాలు తొలగాలి

## భక్తిశ్రద్ధలతో గణపతి నవరోత్సవాలను జరుపుకోవాలి



హుజూర్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు: ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలకు హుజూర్నగర్ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలకు సకల దేవగణాలకు అధిపతి, తొలిపూజ అందుకునే వినాయకస్వామి భాద్రపద మాసం చతుర్ధి రోజున జన్మించిన కారణంగా ఆ రోజును దేశ ప్రజలంతా వినాయక చవితి పండుగను జరుపుకుంటారు. విఘ్నేశ్వర స్వామిని ప్రార్ధించడం వల్ల సకల ఆటంకాలు వైదొలగి సకల కార్యసిద్ధి సిద్ధించి ఆనందమయ జీవితం ప్రాప్తించాలని ఆయన కోరారు. విద్య, విజ్ఞానం, వినయ ప్రదాత వినాయకుడు. విఘ్నాలను తొలగించి సకల అభిష్టాలను సిద్ధింపజేసే ఆదిపూజ్యుడు విఘ్నేశ్వరుడు. ఆ గణేషుని ఆశీస్సులతో రాష్ట్రం ఎల్లవేళలా సుభిక్షంగా ఉండాలని, కష్టనష్టాలు తొలగిపోయి అంతటా సుఖసంతోషాలు నిండాలని ప్రార్ధించనున్నట్టు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఇండ్లల్లో మట్టి గణపతి ప్రతిమలను ప్రతిష్టించుకోవాలని కోరారు. వినాయకచవితి సందర్భంగా నిర్వహించే నవరాత్రులను భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకోవాలని నియోజకవర్గ ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు.




## ఉప ఎన్నికల్లో బీసీలకే టికెట్ కేటాయించాలి

మునుగోడు .వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు టికెట్ ఇవ్వాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి డిమాండ్ చేశారు, మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు లో 12 సార్లు ఎన్నికలు జరిగితే 7 సార్లు రెడ్లు 5 సార్లు వెలుమలు ఎమ్మెల్యేలు అయ్యారు కానీ 70% బీసీలు ఉన్నప్పటికీ టికెట్ ఇవ్వని కారణంగా ఎమ్మెల్యే కాలేదని అన్నారు, బీసీలను రాజకీయ పార్టీలు జెండాలు మోసే కార్యకర్తల లాగా జిందాబాద్ లు కొట్టే కూలీల చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ వైఖరి అన్ని పార్టీలు మానుకోవాలని లేకపోతే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు, మునుగోడు అగ్రకుల పార్టీ లకు అడ్డాగా మారిందని ఇది బీసీల అడ్డగా మారాలని ఆయన పేర్కొన్నారు తెలంగాణ ఉద్యమంలో 1200 బలిదానం అయితే 1100 మంది బడుగు బలహీన వర్గాలే ఉన్నారని ఆయన గుర్తు చేశారు, రాజకీయ పార్టీలు మునుగోడులో బీసీలకు టికెట్ ఇవ్వకపోతే బీసీ అభ్యర్థిని బరిలోకి దించి అగ్రకుల పార్టీల భరతం పడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు జనార్దన్ గౌడ్ బిక్షపతి నరేష్ శ్రీకాంత్ నాగరాజు ప్రశాంత్ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కమిటీలు కీలకం



మునుగోడు.వార్త మిర్రర్ : ప్రస్తుత ఉప ఎన్నికల్లో సోషల్సోషల్ మీడియా కమిటీలు కీలకం మన తెలంగాణ మునుగోడు ప్రస్తుత ఉప ఎన్నికల్లో సోషల్ మీడియా అత్యంత కీలకము కానున్నదని మునుగోడు మండల కేంద్రంలో సోషల్ మీడియా టిఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి అన్నారు మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సోషల్ మీడియా కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో సోషల్ మీడియా ముఖ్య భూమిక పోషిస్తుంది అన్నారు అత్యంత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ఈ కార్యక్రమాన్ని అత్యంత జాగరుకతతో వినియోగించుకోవాలని సూచించారు ప్రభుత్వ కార్యక్రమాల గురించి విపక్షాల తప్పుడు ఆరోపణలకు తీటుగా సమాధానం ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు టిఆర్ఎస్ సోషల్ మీడియా మునుగోడు మండల కన్వీనర్ బండారు వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు కొండా పురుషోత్తం రెడ్డి ఎంపీటీసీ నిర్మల శరత్ బాబు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు మునుగోడు మండల కేంద్రంలో సోషల్ మీడియా టిఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి అన్నారు మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సోషల్ మీడియా కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో సోషల్ మీడియా ముఖ్య భూమిక పోషిస్తుంది అన్నారు అత్యంత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ఈ కార్యక్రమాన్ని అత్యంత జాగరుకతతో వినియోగించుకోవాలని సూచించారు ప్రభుత్వ కార్యక్రమాల గురించి విపక్షాల తప్పుడు ఆరోపణలకు తీటుగా సమాధానం ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు టిఆర్ఎస్ సోషల్ మీడియా మునుగోడు మండల కన్వీనర్ బండారు వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు కొండా పురుషోత్తం రెడ్డి ఎంపీటీసీ నిర్మల శరత్ బాబు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల జిల్లా ఆగస్ట్ 30 వార్త మిర్రర్ : జగిత్యాల పట్టణ మాతా శిశు ఆసుపత్రి లో పనిచేసే పారిశుధ్య కార్మికుడు 39వ వార్డ్ కి చెందిన రొడ్డ శంకర్ గుండె పోటు తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వెంట నాయకులు సమిండ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారున్ని గుర్తించి ... గౌరవించండి

### తక్షణమే నామినేటెడ్ పదవి ఇవ్వాలి

### పార్టీ ఆవిర్భావం నుంచి టిఆర్ఎస్ లో కొనసాగుతున్న తెలంగాణ బిక్షం

(చిలువేరు జంగయ్య / వార్త మిర్రర్ ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుంచి క్రియాశీలక నాయకునిగా పనిచేస్తున్న తెలంగాణ బిక్షంకు తక్షణమే నామినేటెడ్ పదవి ని ఇవ్వాలని సంస్థాన్ నారాయణపురం మండలం కార్యకర్తలు కోరుతున్నారు. పార్టీ కోసం మొదట నుంచి పనిచేస్తున్న ఉద్యమకారులను గుర్తించి, గౌరవించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సుదీర్ఘంగా నిర్వహించిన నిరాహార నిరాహార దీక్షలలో తెలంగాణ బిక్షం, అగ్రభాగం నిలిచి అలుపు ఎరగని పోరాటం చేశారన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం కీలకంగా జరుగుతున్న సమయంలో, ఊరూరు, తండాలను కలియ తిరుగుతూ, తెలంగాణ భావజాలాన్ని ప్రజలకు వివరిస్తూ, 60 ఏళ్ల పాటు తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని వెలుగెత్తి చాటుతూ, స్వరాష్ట్ర సాధన ఎంత అవసరమో వివరించి చెప్పిన చిలువేరు బిక్షమును, ప్రజలే తెలంగాణ బిక్షంగా నామకరణం చేశారంటే... మలిదశ ఉద్యమంలో తెలంగాణ బిక్షం పాత్ర ఎంతటిదో ఇట్టే అర్థమవుతుంది. ప్రభుత్వ మాజీ విప్, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కర్నె ప్రభాకర్ ప్రధాన అనుచరునిగా టిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతు న్న తెలంగాణ బిక్షం పార్టీ ఆవిర్భావం నుంచి మొదలుకొని ఇప్పటివరకు పలు పార్టీ పదవులను నిర్వహించి వాటికి వన్నె తెచ్చే విధంగా పార్టీ బలోపేతానికి కృషి చేశారు.

### వడ్డెర కుల సంఘ నాయకులంతా

## ఒకే తాటి పైకి రావాలి



చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు బై ఎలక్షన్స్ సందర్భంగా కులాల వారీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇది అదునుగా తీసుకొని వడ్డెర కులానికి చెందిన పలువురు నాయకులు నేనే రాష్ట్ర నాయకుడిని అంటూ మునుగోడు నియోజకవర్గంలో మండలానికో సభ నిర్వహించుకుంటూ వెళు తున్నారని అసహనం వ్యక్తం చేశారు వడ్డెర కులానికి చెందిన మునుగోడు నియోజకవర్గ నాయకులు శివరాత్రి విద్యాసాగర్, ముద్దంగుల నరసింహ. ఎవరిష్ట రాజ్యాంగ ఎవరికి వారే రాష్ట్ర నాయకులు అంటూ ఎలక్షన్ల టైం లో వచ్చి కాలం గడుపుకొని కనుమరుగైపోతున్నారని, కులానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా చేయడం వల్ల కులంలో ఉన్న అమాయకపు ప్రజలంతా అయోమయానికి గురవుతున్నారని, ఇలా ఎవరికి వారే సభలు సమావేశాలు నిర్వహించుకుంటూ వెళితే కులానికి గాని, వారికి గాని ఎటువంటి ప్రయోజనాలు లేవని అన్నారు. అర్ధాంతరంగా పెట్టే సభలు, సమావేశాలకు కుల బంధువులు,సంఘ నాయకులు, ప్రజలు వెళ్ళవద్దని కోరారు.రాష్ట్ర నాయకులం అని చెప్పుకుని తిరిగే వారంతా ఒక వేదిక పైకి వచ్చి ఒకే నాయకుడిని ఎన్నుకొని సమిష్టిగా కుల ప్రయోజనాల కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దంగుల శ్రీను, పల్లపు కృష్ణ, ఇరగదిండ్ల రాజు, వరికుప్పల శివ తదితరులు పాల్గొన్నారు.



## రాచకొండ కమిషనర్ మహేష్ భగవత్‌తో ప్రశంసపత్రం అందుకుంటున్న వడ్డేపల్లి కృష్ణ

యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి జిల్లా రామన్నపేట పోలీస్ స్టేషన్లో రైటర్ గా ఉత్తమ సేవలందించిన వడ్డేపల్లి కృష్ణకి సిపి రాచకొండ. కమిషనర్ మహేష్ భగవత్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న పోలీస్ వడ్డేపల్లి కృష్ణ. రామన్నపేట ప్రజలు పోలీస్ సిబ్బంది కృష్ణ ని అభినందించారు



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం!

### జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు. సికీలా మెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. పుట్టిన పాప నుంచి చనిపోయే వాళ్ల వరకు ప్రభుత్వం ఆదుకుంటుంది పుట్టినప్పుడు కెసిఆర్ కిట్టు తో మొదలు పెడితే విద్యాభ్యాసం సమయంలో ఉచిత విద్య సన్న బియ్యంతో భోజనం ఫీజు రియంబర్స్మెంట్ విదేశీ చదువులకు స్టడీ పెట్టుబడి పెళ్లి సమయంలో కళ్యాణ లక్ష్మితో లక్ష రూపాయలు నడివయసులో వృద్ధాప్య పింఛన్లు మరణించిన సమయంలో భీమ ఐదు లక్షల రూపాయలు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం పుట్టినప్పటినుంచి మరణించే వరకు ప్రతి వయస్సు వారికి సంక్షేమ పథకాలు అందిస్తూనే ఉంటుంది. ! కేంద్ర ప్రభుత్వ విషయానికి వస్తే పుట్టినప్పటినుంచి సచ్చే వరకు పనులు విధిస్తూనే ఉంది రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ! కేంద్ర ప్రభుత్వం ప్రజలపై వేసే పన్నుల ప్రభుత్వం అని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలా మెట్ల శ్రీహరి



## కోరుట్ల పురపాలక సమావేశ మందిరంలో చైర్ పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం

కోరుట్ల ఆగస్ట్ 30 వార్త మిర్రర్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు, ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో 28 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినారు. అందులో వార్డ్ నెం. 9 లో రూ"5.00 లక్షలతో మురికి కాలువ నిర్మించుటకు, ఏసుకోని గుట్ట పిగ్ ఫాంలో బ్యాలెన్స్ వర్క్ చేయుటకు రూ"5.00 లక్షలు, తాళ్ల చెరువు వద్ద షాదిఖానా దగ్గర టాయిలెట్స్ నిర్మించుటకు రూ"10.00 లక్షలు, గడి బురుజు నకు. ఫ్లడ్ లైట్స్, సిరీస్ లైట్స్ ఏర్పాటుకు రూ" 1.00 లక్షలు, వార్డ్ నెం. 11,16,18,19,33 లలో స్లాబ్ కల్వర్టు, డ్రైన్, గుంతలలో డస్ట్ పుడ్చుటకు మొదలగు ఇతర అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినారు. అలాగే అన్ని వార్డ్ లలో సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఏ ఈ లు పిప్పోజి రవి, జక్కుల అమరేందర్ ని ఎమ్మెల్యే, చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు సన్మానిచారు.చైర్ పర్సన్ సభ్యులకు, పట్టణ ప్రజలకు వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపినారు. ఇట్టి సమావేశంలో ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు,చైర్ పర్సన్ అన్నం లావణ్య ,వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమిషనర్ అయాజ్ , డి వై. ఈ ఈ అభినయ్, టీ పి ఓ రమ్య , ఏ ఈ లక్ష్మి , మేనేజర్ Ch. శ్రీనివాస్ , శానిటరీ ఇన్స్పెక్టర్ గజనంద్ మరియు కౌన్సిల్ సభ్యులు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పరామర్శించిన జువ్వాడి

కోరుట్ల ఆగస్ట్ 30 వార్త మిర్రర్ : మాజీమంత్రి. బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ని పరామర్శించిన జువ్వాడి మాజీమంత్రి వర్యులు బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ తండ్రి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారిని పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు మరియు తదితరులు ఉన్నారు



## 400 పైగా లబ్ధిదారులకు పింఛన్ కార్డుల పంపిణీ: ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మున్సిపాలిటిలో నూతనంగా మంజూరైన సుమారు 400 పైచిలుకు లబ్ధిదారులకు చిట్యాల పట్టణ కేంద్రంలోని సామ లక్ష్మి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్ లో పెన్షన్ కార్డులను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038